# జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సామాజిక అసమానతలకు ఎదురుచెబుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘ సంస్కర్త అన్నారు. విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. - సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ అర్బన్: జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


డోర్నకల్: జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..


మానుకోటలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు


నెహ్రూసెంటర్‌లో..


మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న పోలీసులు


మరిపెడ: అబ్బాయిపాలెంలో..


తొర్రూరు: వేడుకల్లో పాల్గొన్న నాయకులు


గార్ల: నివాళులర్పిస్తున్న నాయకులు


కేసముద్రంలో..


నెల్లికుదురు తహసీల్దార్ కార్యాలయంలో..


గూడూరు: నివాళులర్పిస్తున్న నాయకులు


దంతాలపల్లిలో..


నర్సింహులపేటలో..

## క్లుప్తంగా

### వెండి మకర తోరణం వితరణ


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

**మహబూబాబాద్ రూరల్:** జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయ ప్రాంగణంలో గల శ్రీవేంకటేశ్వర స్వామివారి మూలవిరాట్ మూర్తికి అలంకరించాలని 9కిలోల (రూ.13లక్షల విలువ గల) వెండితో తయారు చేసిన మకర తోరణాన్ని ఓ అజ్ఞాత భక్తుడు శనివారం బహూకరించాడు. ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీవారికి అలంకరించనున్న మకర తోరణానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మంగళ వాయిద్యాల నడుమ పూజలు చేశారు.

### జయప్రదం చేయాలి

**బయ్యారం:** ఈనెల 15న కొత్తపేటలో నిర్వహించనున్న న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ముఖ్తార్‌పాషా స్థూపం ఆవిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని టైల్స్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం శనివారం పిలుపునిచ్చారు.

### 8న దేశవ్యాప్త నిరసన

**మహబూబాబాద్ రూరల్/గూడూరు/తొర్రూరు/గంగారం:** కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 8న జరుగనున్న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేసముద్రం సంయుక్త మండల కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు తుపాకుల వెంకన్న, గలిగే పెంటయ్య, కృష్ణ, రమేశ్, రాజు, అజయ్, వీరస్వామి పాల్గొన్నారు.

### పిల్లలకు మంచి భవిష్యత్ అందించాలి

**కేసముద్రం:** పిల్లలపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుని వారికి మంచి భవిష్యత్‌ను అందించాలని వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మహమూద్‌పట్నం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల ప్రాంగణంలో పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, డైరెక్టర్లు నవీన్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హుస్సేన్‌నాయక్‌కు కృతజ్ఞతలు



**గార్ల:** తమ కొడుకు మహేష్ హత్య అనంతరం తమకు భరోసాగా నిలిచిన జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను సీతంపేటకు చెందిన మృతుడి కుటుంబసభ్యులు, స్థానికులతో కలిసి శనివారం గూడూరులో కలిశారు. కార్యక్రమంలో మహేష్ కుటుంబ సభ్యులు రాజు, వీరకుమారి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి పాల్గొన్నారు.

### హామీలను నెరవేర్చాలి

**గూడూరు:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం కొట్టెం వజ్జయ్య అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లింగన్న, కొట్టెం అచ్చన్న, అడ్డూరి వెంకన్న పాల్గొన్నారు.

### నాటుసారా స్వాధీనం



**తొర్రూరు:** గుడుంబా తయారీ, రవాణా సమాచారం అందుకున్న ఎక్సైజ్ సిబ్బంది శనివారం డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఏఈఎస్, తొర్రూరు ఇన్‌చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపిన వివరాల మేరకు.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ సిబ్బంది తొర్రూరు డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 42 లీటర్ల నాటుసారా, 5ద్విచక్ర వాహనాలు, 3మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 7కేసులు నమోదు చేసి 9మందిని అరెస్ట్ చేశారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా సంబంధిత నిందితులపై కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఏఈఎస్ ప్రవీణ్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు రవళిరెడ్డి, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

**మహబూబాబాద్ అర్బన్:** వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, ఉపాధ్యాయుల కొరత లేకుండా డీఎస్సీతో సబ్జెక్ట్‌ల, ఖాళీల పోస్టుల టీచర్లను భర్తీ చేయాలన్నారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించి, ఐదు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగమల్లయ్య, కార్యదర్శులు హరినాయక్, వివేక్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి ఏర్పాట్ల పరిశీలన

**మహబూబాబాద్ రూరల్:** శ్రీరామ నవమి సందర్భంగా జరుగనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు వద్ద శనివారం ఎమ్మెల్యే మురళీనాయక్ పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట శ్రీరామ నవమి కమిటీ నిర్వాహకులు చొడవరపు మోహన్ రావు, ఓం నారాయణ లోయ, పల్లపోతుల లక్ష్మీనారాయణ, డాక్టర్ వై.ఇంద్రసేనారెడ్డి, పద్మం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## రూ.10వేల విరాళం

**కేసముద్రం:** మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి తండాలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి పట్టణానికి చెందిన బానోత్ భిక్షపతి రూ.10,116 విరాళం శనివారం అందజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**డోర్నకల్:** ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై గృహ నిర్మాణ శాఖ పీడీ రాజయ్య శనివారం సర్వే నిర్వహించారు. స్థానిక 13వ వార్డులో మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి పలు దరఖాస్తులపై సర్వే నిర్వహించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..


కురవి: ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, తదితరులు


మహబూబాబాద్ రూరల్: యాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, తదితరులు

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

**కురవి/చిన్నగూడూరు/దంతాలపల్లి:** ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త రాజ్యాంగాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో జై బాపు.. జైభీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కురవి మండలంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలని శ్రీ వీరభద్ర స్వామి టెక్స్‌టైల్ వెల్ఫేర్ సొసైటీ బాధ్యుడు మచ్చ వీరన్న వినతిపత్రం అందజేశాడు. అనంతరం ఎమ్మెల్యే రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, రాము నాయక్, రజనీకాంత్, శ్రీను, శరత్ పాల్గొన్నారు.

**మహబూబాబాద్ రూరల్:** రాజ్యాంగాన్ని బీజేపీ అణగదొక్కాలని చూస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని ముడుపుగల్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ రూరల్:** మండలంలోని మాధవాపురం గ్రామంలో గల శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీఆంజనేయస్వామి ఆలయాల నూతన కమిటీని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బంటు అంజయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు మద్ది వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడిగా మద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా కొమిరెల్లి పాపిరెడ్డి, చైర్మన్‌గా జక్కుల వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా యంగలి రాంరెడ్డి, కార్యదర్శిగా ముత్యాల వెంకన్న, సహాయ కార్యదర్శిగా నూకల రాజేందర్, కోశాధికారిగా ఎర్రబెల్లి చంద్రయ్య, సహాయ కోశాధికారిగా గువ్వల సత్యం, ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**పెద్దవంగర:** అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కల్యాణలక్ష్మీ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆకలి బాధలు తీర్చేందుకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని, పేద బిడ్డలను వృద్ధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు రంగు మురళీ, సైదులు, పూర్ణచందర్, గోపాల్, సీతారాంనాయక్, దాసరి శ్రీనివాస్, ఎండి జాను, తోటకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీలో అన్యాయం


చెక్కులను పంపిణీ చేస్తున్న సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్:** సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల విషయంలో ప్రభుత్వం లబ్ధిదారులకు దారుణమైన అన్యాయం చేస్తుందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పలువురు లబ్ధిదారులకు రూ 5,91,000 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. లక్షపై ఉన్న బిల్లులకు కేవలం రూ.20వేల లోపే రేవంత్‌రెడ్డి సర్కార్ ఇస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా లబ్ధిదారులకు న్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యం విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు విస్మరించి ప్రజాదారణ కోల్పోతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, నాగయ్య, కిషన్, సూరయ్య, అర్జున్, జీవన్, రమేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి


వైద్యశిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు

**గూడూరు:** ఆహార నిబంధనలు పాటిస్తూ ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని బంధన్ ఆస్పత్రి డైరెక్టర్, డాక్టర్ భీమగాని త్రినాథ్‌గౌడ్ అన్నారు. మండలంలోని అయోధ్యపురంలో శనివారం గ్రామానికి చెందిన డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం, వారి కుమారులు డాక్టర్ త్రినాథ్‌గౌడ్ మౌన, డాక్టర్ భరద్వాజ్ కీర్తి, హన్మకొండకు చెందిన బంధన్ ఆస్పత్రి సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 400 మంది గ్రామస్తులను పరీక్షించి, రూ.50వేల విలువైన మందులను అందించారు. కార్యక్రమంలో వైద్యులు రమేశ్, లక్ష్మణ్, గౌతం, సమ్మెట శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు నర్సయ్యగౌడ్, ఉప్పలయ్యగౌడ్, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, నూనావత్ రమేష్, కత్తి స్వామి, మేరెడ్డి సురేందర్ పాల్గొన్నారు.

## మరమ్మతులు చేపట్టాలి

**మరిపెడ రూరల్:** గత ఏడాది ఆగస్టు నెలలో కురిసిన భారీవర్షాల వరద తాకిడికి ధ్వంసమైన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను సీపీఎం బృందం ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మధుసూదన్, నాయకులు రాజన్న, ఉప్పలయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**ఇసుక దందాను అరికట్టాలి**

**మరిపెడ రూరల్:** మండలంలోని పాలేరు, ఆకేరు వాగు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక దందాను తక్షణమే అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నీలికుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న పాల్గొన్నారు.

**రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి**

**గూడూరు:** ప్రతీ ఒక్కరు సామాజిక ప్రజాస్వామ్యం దిశగా పయనించాలని, భారత రాజ్యాంగంపై సమగ్రమైన అవగాహన పెంచుకోవాలని బామ్‌సెఫ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ నల్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం బామ్‌సెఫ్ ఒక రోజు క్యాడర్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు కొండ పెద్దన్న, ఉపాధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్, బోడ లక్ష్మణ్, రహీంపాష, హైమద్, చీర భిక్షపతి, వీరయ్య పాల్గొన్నారు.

**పిచ్చిరాంతండాలో కిడ్నాప్ కలకలం..!**

**నర్సింహులపేట:** మండల కేంద్రం పరిధిలోని పిచ్చిరాంతండాలో బాలిక కిడ్నాప్ కలకలంపై శనివారం విస్తృతంగా ప్రచారం జరిగింది. పిచ్చిరాంతండాకు చెందిన బానోతు యాకుబు కూతురు 6 సంవత్సరాల బాలికను మాస్కులు ధరించి బైక్‌పై తీసుకెళ్తున్నారని ప్రచారం. తండా వాసులు వెంటనే అలర్ట్ కాగానే పాపను వదిలేసి వెళ్లినట్లు సమాచారం. అలాంటిది ఏమి జరగలేదని అది అవాస్తవం అని కొందరు తండా వాసులు అంటున్నారు. నిజమేంటని పోలీసులు తేల్చాల్సిందే.

**ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య**

**డోర్నకల్:** మండలంలోని తహసీల్దారు బంజర గ్రామానికి చెందిన దోరపల్లి రవి(40) మద్యానికి బానిసై శుక్రవారం తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం గ్రామంలో అంత్యక్రియలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని అంత్యక్రియలు అడ్డుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మద్యానికి బానిసై రవి ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు. మృతుడి అన్న వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**ఆటో, బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు**

**కురవి:** అప్పి ఆటో ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొనగా ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన కురవి మండలం నల్లెల్ల గ్రామ శివారు చెరువు కట్టపై శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవి మండలం కందికొండ గ్రామానికి చెందిన బొడ్డు ఉపేందర్ తన ఆటోను కూలీలను తీసుకొచ్చేందుకు నల్లెల మీదుగా గాజ తండాకు వెళ్తున్నాడు. గాజతండా నుంచి ద్విచక్ర వాహనంపై సీరోలు మండలం కాంపల్లి శివారు సక్రాంనాయక్ తండాకు చెందిన బానోత్ గణేష్, ఉప్పరిగూడెం శివారు హము తండాకు చెందిన గుగులోత్ సందీప్‌లు నల్లెల్లకు వస్తున్నారు. ఈ క్రమంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో గణేష్ కుడికాలుకు తీవ్ర గాయం అయింది. సందీప్‌కు సైతం తీవ్రగాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి**

**నెల్లికుదురు:** చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మధనతుర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మధనతుర్తి గ్రామానికి చెందిన వద్కాపురం అశోక్(42) తన తండ్రికి పక్షవాతం రావడంతో ఆస్పత్రిలో చికిత్స చేయించడం కోసం తెచ్చిన అప్పులు ఎక్కువై తాగుడుకు బానిసయ్యాడు. మనస్తాపానికి గురైన అశోక్ ఈనెల 4న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు మహబూబాబాద్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి భార్య శిరీష పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

**బలపాల గ్రామంలో..**

**కురవి:** మండలంలోని బలపాల గ్రామానికి చెందిన యువ రైతు పొన్నం నాగేశ్వర్‌రావు(37) చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో శనివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవి మండలం బలపాల గ్రామానికి చెందిన పొన్నం నాగేశ్వర్‌రావు గత నెల 26వ తేదీన డోర్నకల్ మార్గంలో పొలం వద్దకు రోడ్డు పక్క నుంచి నడిచి వెళ్తున్నాడు. ఈక్రమంలో డోర్నకల్ నుంచి మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ నాగేశ్వర్‌రావు మృతి చెందినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు.

**కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు**

**చిన్నగూడూరు:** ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని దూమ్యాతండా శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నర్సింహులపేట మండలం బొడ్డితండాకు చెందిన భూక్య చరణ్, భూక్య అజయ్, భూక్య నితిన్‌లు అదేతండాలో శుక్రవారం ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ముగ్గురు కలిసి కారులో చిన్నగూడూరు మండల కేంద్రానికి వచ్చి, తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి దూమ్యాతండా శివారులో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో అజయ్‌కు తీవ్ర గాయాలు కాగా, చరణ్, నితిన్‌లకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

## దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ సర్కారు


వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు

**మహబూబాబాద్ రూరల్:** కాంగ్రెస్ సర్కార్ దివ్యాంగులకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ తేజావత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 40మంది దివ్యాంగులకు శనివారం ఎమ్మెల్యేలు వీల్‌చైర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, సంస్థ సభ్యులు పాస్టర్లు సేవ్యనాయక్, సత్యం, పండరినాథ్, పత్తిపాలు పాల్గొన్నారు.